# చంద్ర...కళ

* పమ్మి వీరభద్రరావు *

"ఏదో సంతానమమకారంచేత చేరతీశాం. వస్తువు ఒకటి స్వాధీనమయినపుడు, దానిని సన్మార్గంలో పెట్టడం మానవధర్మం. అవును నీవు చెప్పింది నిజమయితే, ఐవుండవచ్చు. అప్పటి అంధకారమహిమ-"

"నేనాడే చెప్పాను. దూరం ఆలోచించాలని. మీకుండే ఆపేక్ష నాకులేదూ ?—"

"సంతానంకోసం మొహంవాచి, సాటిపిల్ల కదా, దానిఅదృష్టం ఎలావుంటుందో, అనుకున్నా. ఆనాడే అందరిలా ఆలకించి ఊరుకుంటే, మనకీ బరువు వుండక నేపోయేది. సరే కానియ్యి క్రతువు సగంచేసి మానటం ధర్మంకాదు." అన్నాడు గురునాథ్.

తన పంచవర్షప్రాయంలో ప్రపంచానికి దూరమయిన తలిదండ్రులకైనా వగవలేని స్థితిలో గురునాథుని ఆశ్రయం లభించింది కళకి. దిక్కూ మొక్కూలేని గురునాథుని సంతానచాపల్యాన్ని పోగొట్టినప్పటికి సామాన్యజీవితానికి మించివుండాలని తాపత్రు. కళని చేరతీయటంలో, ఈశ్వరికి పూర్తిగా యిష్టంలేనట్టూలేదు. అనుమానాస్పదం. గురునాథుడే ఎక్కువపట్టుదల వహించాడు. నూరుపాళ్ళ స్వతంత్రించనూలేదు. కళ పాదధూళి పవిత్రతవల్ల, అతడుచేసేవ్యాపారాల్లో విపరీతంగా గడించాడు. కళనుచూసే, వెనకటి కళ్ళకి, యిప్పటికీ, భేధంవుంది,

ఎప్పుడూ ఒక్కలా వుంటాయా ? మార్పు అనేది లేకపోతే, సృష్టి రక్తికట్టదు. ప్రపంచంలో వచ్చిన మార్పుఫలితంగా తీరనిదెబ్బతిన్నాడు. మనిషి కట్టుబట్టలతో బయటపడ్డాడు. పూచీ గడవటానికి తడుముకోవలసివచ్చింది. స్వల్పమాత్రపు బాడుగ చెల్లిస్తూ, ఒక జీర్ణకుటీరంలో నివాసం. నెలకి ముప్పైరూపాయలు జీతము. సున్నపుగానుగ మేస్త్రీ. గురునాథ్ కి వేషభాషల్లో చాలా భేదమువచ్చింది. జీవితంలో మోయలేని బరువేమీలేదు. అల్పదశలో, సుహృద్భావంతో ఆదరించిన కళ ఒకవిధంగా భారమనిపించేది. వయసున, కలకలలాడే, కళ జీవితంపై వారికిగల మాధుర్యమమకారరేఖలు కొన్ని నశించాయి.

"సంతానంలేమిచే, చేరతీశారు-ఉన్నన్నాళ్లు పెట్టారు. మరి—"

"పోనీలే కాలానికి వెరచి మన మెలామారాం! అదీఅంతే—ఏదో పడివుంటుంది."

"అది ఆడపిల్ల—పదమూడుఏండ్లు నిండాయ్. పోషిస్తే చాలా ? మెరుకువరాలేదు మీకింకా." అని కొత్తవ్యక్తికి చెప్పినట్లుగా చెప్పింది.

"నాలో యెదుర్కొనే క్లిష్టసమస్య అది. ఈడొచ్చినపిల్లని యింట్లో కూర్చోపెడితే—సంఘం సణిగిపోస్తుంది. మనకేమంటే లోకానికి లోకువయిపోతాము."

"త్వరగా ఆలోచన క్షేమం." ఎలాగయినా ఈశ్వరిభర్తను చలాయిద్దామని వుద్దేశం. కాని, సరియైన ఆధారంలేదు, వెనుక తను నిరాకరించని కారణంచేత.

ఇటువంటివన్నీ విన్నపుడు కళ పడే బాధకు అంతులేదు.

* * *

"ఆవీధికి వెళ్ళినతరువాత, కనుపించటంలేదు. మరిచిపోయావా ?" అన్నాడు చంద్రన్ మైత్రిమాత్రపు పూర్వపరిచయాన్ని తిలకిస్తూ. వినీ విననట్టుండా ఊరుకుంది.

"కళా! చాలా మారిపోయావ్. కారణం?"

మొహం ప్రక్కకితిప్పి శూన్యప్రపంచంలోకి దృష్టిసారిస్తూంది.

"నిన్ను చూడ్డంకోసం చాలాసార్లు వచ్చాను. ఒక్కసారైనా కనుపించలేదు. నువ్వు దేనికోసం బాధపడవద్దు." అన్నాడు.

"నీకు సాధ్యమైనవేవో నీవు తీరుస్తావ్— నీకు సాధ్యంకానివాటికేం చేస్తావ్?"

"నీపట్ల నాకసాధ్యమైన సమస్యే లేదు. అన్నిటికీ పూచీనాది. ఏవగింపు లోపలపెట్టుకొని మనస్సుని పాడుచేసుకోకూడదు."

"నీకు తెలియంది నాలోయేమీలేదు. జీవితాన్ని అమృతంలోనో, అఖాతంలోనో పడతోసే గడ్డువిషయం నాలో రౌద్రనృత్యం చేస్తూంది."

వెనక గురునాథుని యింటిప్రక్క యిల్లు నాయుగారిది. గారాబంగా పెరిగిన, నాయుగారి ఏకైక పుత్రుడు చంద్రన్. బాల్యంలో ఆనందింపజేసిన కాలమే, వారికి వయసుబోసి, ప్రేమవాహినిలోనికి త్రోసి రంజింపజేయ ప్రయత్నించినది. అదే అభిప్రాయంతో కళ జీవితానికి హామీ యివ్వగలిగాడు చంద్రన్.

"మాట్లాడకు— ఏదో చప్పుడవుతూంది" అంది కళ తొంగిచూస్తూ. "ఏమీలేదు గాలికితలుపు చప్పుడయింది" అంది మళ్ళీ తనే.

"కళా! రహస్యంగా యిలా మాట్లాడుకోవటం ఎన్నాళ్లు? స్వతంత్రంలేని జీవినీ—చుక్కానీ లేని పడవనీ తలపెట్టకూడదు."

"ఇది కొంతవరకూ పురుషుల కనుకూలంగానే వుందిగా! ఎట్లొచ్చినా స్త్రీలే" అంది బానిసత్వం వెడలగక్కుతూ.

"వృధాప్రయాసతో ప్రయోజనం శూన్యం" ఏదోవుద్దేశ్యాన్ని తేల్చుదామని ప్రయత్నం.

"ప్రయోజనంగల ప్రయాస ఏమిటీ?"

"అడిగావు కనుక చెపుతున్నా—నీ విషయంలో గురునాథుని ఆలోచన యేమిటి?"

"ఎలాగయినా ఒక యింటిదానిని చెయ్యాలని."

"దానిని గురించి నన్నేమైనా అడిగావా?"

"లేదు—రహస్యంగానే అనుకుంటున్నారు"

"రహస్యదారిలో రమ్యంవుందా? ఏమిటది?"

కళ్ళల్లో నీళ్ళునిండాయ్. 'చాల దుర్మార్గం. నాలుగయిదు ఆమళ్ళల్లో ఒకఊరు ఉందిట. ఒకాయన కనివిన్నాను. ద్వితీయం. స్త్రీబ్రతుకంతే.

"స్త్రీదేకాదు. అమాయకత్వం యున్న ప్రతిజీవి బ్రతుకూ అంతే. సరే, జరిగిందేదో జరిగింది. నీవు ప్రేమించిన వ్యక్తెవరైనా వున్నాడా?"

"ఉన్నాడు" మనసులోనున్న వ్యక్తి చంద్రనే. క్రుంగిపోయాడు చంద్రన్. హృదయాంతరాన్ని గ్రహించలేదు. ఇక మాట్లాడలేకపోయాడు.

చంద్రన్‌కు కళకు జరిగిన వృత్తాంతమంతా, గురునాథునికి సహితం ఊళ్ళో గుప్పుమంది, ఆ సం


ఆయుర్వేద వైద్యనిలయం - వారి

"లూకోరియాక్యూర్"

అద్భుత కుసుమరోగనివారిణి.

స్త్రీలకు తరుచు సంభవించు శ్వేతరక్త ప్రదరరోగములకు, బహిష్టు నొప్పులకు దివ్యౌషధమని 10 సం॥ అనుభవముచే చెప్పగలుగుచున్నాము. ఇంకను దీనిని సేవించుటవలన ఇతర గర్భాశయ వ్యాధులను కూడ నిర్మూలించి వంధ్యత్వమును తొలగించును. అనేకమంది దీర్ఘరోగులకు వాడి గుణము కనుగొనబడిన ఆయుర్వేద ఔషధము.

90 మాత్రల ప్యాకెట్టు—వెల రు. 2-8-0. ప్యాకింగు పోస్టేజి అదనము.

ఆయుర్వేద వైద్యనిలయం

P. O. ఎలకుర్రు కృష్ణాజిల్లా.

అన్ని పట్టణములలో స్టాకిస్టులు కావలెను.

బంధం తప్పదన్నిశాసిస్తూ, మళ్ళీ కళను వీధిమొగం చూడనియ్యలేదు.

నరకంలో సౌఖ్యమంటే నమ్మకమ్మా! జీవితంపట్ల విశేషబాధ్యత వహించక, రూపురేఖల్లో పూచీతీసికొని దేవుడు స్త్రీని సృష్టిస్తాడన్నాడు రవీంద్రుడు. కాలంచేసేది దుర్మార్గపుమైత్రి. ఏడ్చేవాణ్ణి నవ్విస్తుంది. నవ్వేవాణ్ణి ఏడిపిస్తుంది. కాలానికి భక్తులు సంఘసభ్యులు. నిరాకరిస్తే తావీయదు సంఘం. సహజవాంఛల ఫలితంగా భగవత్కృపచే ప్రపంచాని కొసగబడ్డ మానవత్వమై సవాలుచేయటానికి హక్కెక్కడిదీ సంఘానికి. ఈ ఘట్టాల్లో నడుంకట్టుకునే వ్యక్తులకి నీతి—అవినీతి వుండదు. పాపపుణ్యవివక్షతలేకుండా, పొంగే వ్యక్తిని వంగతీస్తే, వ్యక్తికికాదు చేసినదుర్మార్గం. దేవునికూడా. "అందమైన స్త్రీ ప్రపంచానికి అందమైన సంతానిన్నియ్యకపోతే, దేవునియెడల దుర్మార్గం" అని కవికంఠం పలికింది. ఇట్టి సమస్యలలో దేవునిపట్ల యేంచేసేదీ విశదమాతుంది.

ముహూర్తదినం సమీపిస్తూంది. చెయ్యి—కాలు పూర్తిగా సాగనియ్యటం లేదింట్లో కళకి. మనస్సునలేని మంగళసూత్రం శరీరంమీద వుంటే విలువ యేముంటుంది? మళ్ళీ కళ కనుపించక, కర్తవ్యమేమో తెలియటంలేదు చంద్రకి.. ఇక తప్పదీ పాడుపెండ్లి యని దృఢనిశ్చయం చేసుకుంది. ఒకరోజున తెల్లవారేసరికి కోక, త్రాటికిబదులుగా బిగించుకొని, దొడ్లోచెట్టుకి వేల్లాడుతూంది, రహస్యంగా దహనమొనర్చినా ఊరంతా గుప్‌మంది. తరువాత రెండురోజులు చంద్రక ఎక్కడ కనుపించలేదు. ఒకనాడా పూరికాలువలో శవం కొట్టుకుపోతూంది. సంఘం సంతసించారో లేదో తెలియదు కాని శోకానికి, పాడుపడిపోయిన గురునాధునికుటీరంవైపు చూడ్డానికి భయోత్పాతంగా వుంటుంది. చంద్రకళ లిరువురూ, చంద్రుని కళలలో కలిసి ప్రకాశిస్తారని న్యాయలోకం తలుస్తూవుంటుంది.


## వేప్రిన్

దెబ్బలు, కురుపులు, తామర, ఎగ్జిమా, గజ్జి, సుఖవ్యాధులవలన కలిగిన పుండ్లు, తేలుకుట్టు, మూలశంఖ, కాల్పులు మొదలైనవాటిని అద్భుతంగా నివారణచేస్తుంది. కొత్తచర్మం త్వరగా వచ్చేటందుకు సహాయపడుతుంది. ప్రతియింటా తప్పనిసరిగా డాక్టరులా వుండితీరాల్సిన ఔషధం.

1/4 ఔ. సీసా అణాలు 8. 1/8 ఔ. సీసా అణాలు 4.

## హాలేరిన

అతిసారానికి, జిగట, రక్త విరోచనాలకి అద్భుతమైన ఔషధం.

అతిసారం, జిగట, రక్త విరోచనాలు, వాంతులు, జబ్బువల్లవచ్చిన జ్వరం వీటిని తగ్గించును.

అసాధ్యమైన జబ్బులన్నీ ఈమందుకి సాధ్యమౌతాయి.

6 మాత్రలు గల పేకట్ 4 అణాలు.

## క్యాప్సినాల్

దగ్గు, రొంపల్ని అశ్రద్ధగా చూడకండి. ఎందుకంటే ఊపిరితిత్తులలో రకరకాల వ్యాధుల్ని తీసుకొస్తుంది. అలా రాకుండా 'క్యాప్సినాల్' సహాయపడుతుంది.

దగ్గులు, రొంపలు, ఇన్‌ఫ్లుయెంజా, మొదలైన వ్యాధుల్ని నివారణచేస్తుంది.

6 మాత్రలు గల పేకట్టు 4 అణాలు.

4 ప్యాకట్లకు తక్కువ వి. పి. లో పంపబడదు.

అన్ని షాపులలోనూ దొరకును.

ది లస్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెని,

చిక్‌పేట, బెంగుళూరు సిటీ.